విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శనివారం సా။ 6-22
సహారీ : ఆదివారం ఉ။ 04-43

'ప్రచార భేరి' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : బీజేపీ హటావో దేశ్‌కి బచావో దేశ్‌కి బచావో నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిర్వహించే ప్రచార భేరి కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో బీజేపీ పాలనలో నిరంకుశతత్వం, మతతత్వరాజ్యం వెలుతుందని, నరేంద్ర మోదీ పరిపాలనను తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ ఉండాలని భాగంగానే అందులో భాగంగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచార భేరి ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని, ఆదాని, అంబానీలకే ఈ దేశాన్ని దోచిపెడుతున్నారని, ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకే అమ్మేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం పెరిగిపోయిందని, రైతులను నట్టేట ముంచుతోందని, రైతుల ఆత్మహత్యలకు దారితీసే విధంగా కేంద్రం నడుస్తుందని ఆయన అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి మోదీ తొత్తుగా మారాడే తప్ప రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించడం లేదన్నారు. ఈ ప్రచార భేరిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగాని సంగీతరావు, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆచరణలో పెట్టాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాల్లో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనాటి సమాజంలో అంటరానితనం అస్పృసిత, కులవివక్ష ఎదుర్కోన్న అంబేద్కర్ వాటి నిర్మూలనకై విద్య ఒక్కటే మార్గమని నమ్మి విదేశాల్లో విద్యనభ్యశించి ఎన్నో డిగ్రీలు సంపాదించి ప్రపంచ మేధావిగా పేరుగడించారని అన్నారు. సమ సమాజా నికి సౌబాత్రుత్వానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్పూర్తిగా ఈనాడు మనం స్వచ్ఛావాయువులో పీల్చగలు గుతున్నామని అన్నారు. జాయింట్ కలెక్టర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. అపరాజితసింగ్ మాట్లాడుతూ అంబేద్కర్ వారి జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి వివక్షకు గురైయారని, వాటినే అవకాశాలుగా మలుచుకుని విజయం సాధించారని.. అన్నారు. 4 డాక్టరేట్ డిగ్రీలు, 2 మాస్టార్ డిగ్రీలతో పాటు మరెన్నో డిగ్రీలు చదివి విద్య గొప్పతనాన్ని చాటి చెప్పారని బహుబాషా కోవిదుడుగా ప్రసిద్ధి చెందారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనేక దేశాలకు స్పూర్తిగా నిలిచిందని అన్నారు. హిందూ కోడ్ బిల్లు తెచ్చారని దీని నుండి అనేక చట్టాలు వచ్చాయని అన్నారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు బి. రామారావు అంబేద్కర్ జీవిత విశేషాలు కవితల రూపంలో వివరించగా కొడాలి శర్మ భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ముఖ్యాంశాలు వివరించారు. బూరుగుల రామారావు అంబేద్కర్ ఆనాడు ఎదుర్కొన్న కులవివక్ష వాటిని అధిగమించుటకు అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. అద్యాపకురాలు గుంటూరు మేరీ కృష్ణాబాయి సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. సామాజిక రుగ్మతలు: రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గం అని బలంగా విశ్వశించారని, ఆచరణలో పెట్టారని అన్నారు. బేతపూడి మనోహర్ తదితరులు ప్రసంగించారు. సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి సభకు స్వాగతం పలికి అంబేద్కర్ జీవిత విశేషాలు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా బిసి సంక్షేమాధికారి ఎ. శ్రీనివాసరావు, జిల్లా : గిరిజన అధికారి ఫణి దూర్జటీ, సంక్షేమ హాస్టళ్ల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన జెసి తొలుత జాయింట్ కలెక్టర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డా. అపరాజిత సింగ్ నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, ముడా ఛైర్ పర్సన్ బోర్రా నాగదుర్గ భవాని, వైసిపి యువనాయకులు పేర్ని కిట్టు, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి దళిత నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక సీపీఐ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ఇన్చార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగాని సంగీతరావు, మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సీపీఐ నాయకులు మోదుమూడి నాగరాజు, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు ఘన నివాళులర్పించిన వారిలో ఉన్నారు. గాంధీ బొమ్మ శివాలయం సెంటర్లో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్థానిక ఓగిసుపేటలోని కార్మికనగర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. స్థానిక రాబర్ట్‌సన్‌పేట పోలీస్‌స్టేషన్లో బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సీఐ రవికుమార్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ అధ్యక్షతన బిఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు.

ప్రపంచ మేధావి అంబేద్కర్ : పెద్దు వెంకటరత్నం

విశాలాంధ్ర-గన్నవరం : ప్రపంచమంతా గుర్తించిన మహా జ్ఞాని భారతీయుడు కావటం మన అదృష్టం అని సీపీఐ సీనియర్ నాయకులు ఎస్టీయూ రాష్ట మాజీ అధ్యక్షులు, సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పెద్దు వెంకటరత్నం అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో గన్నవరం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ అంబేద్కర్ ఏ ఒక్క కులానికో ఏ మాతా నికో వర్గానికో చెందిన వ్యకి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాట్రగడ్డ రామచంద్ర జోషి, బండారు లక్ష్మయ్య, కె విజయరావు, శనగలు సుబ్బారెడ్డి, వై నాగరాజు, ఎన్ శంకరవు కె మోహనరావు, ఎస్ మోహన్‌రావు, సీహెచ్ అశోక్‌కుమార్, ఆర్ రాజేష్, టి శివరామ కృష్ణ, ఎస్ విజయ్, కృష్ణ, సీహెచ్ భవాని ప్రసాద్, సిహెచ్ వెంకటేశ్వరవు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా బీఆర్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు తగిన విధంగా నిర్మాణ పనులు శరవేగంతో జరుగుతున్నాయని విగ్రహ కమిటీ ఛైర్మన్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. విజయవాడలోని స్వరాజ్ మైదానంలో నిర్మాణంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ స్మృతి వనం పనులను శుక్రవారం రాష్ట్ర మంత్రులు మేరుగ నాగర్జున, ఆదిమూలపు సురేష్, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి సాహసం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా విజయవాడ నగర నడిబొడ్డున ఎందరో మహానుభావులు నడియాడిన గడ్డపై దళిత భాందవ్యులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దళిత జాతి గర్విస్తోందన్నారు. రానున్న రెండు, మూడు నెలల్లో నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్దం చేయనున్నట్లు మంత్రి వివరించారు. విగ్రహ కమిటీ సభ్యులు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ భావితరాల ప్రజలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత విశేషాలను స్మరించుకునేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీ.జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు కాలే పుల్లారావు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు బీ.శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ కో-ఆర్డినేటర్ వెంకటరమణరావు, ప్రాజెక్టు మేనేజర్లు కే.కృష్ణమోహన్, జావీద్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 20వ తారీకు వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపకకేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో సిబ్బంది చూపిస్తున్న సాహసాన్ని అభినందించారు. ఆయనతోపాటు ఎస్ ఎఫ్ ఓ కె వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంటుమిల్లిలో..

గ్రామాలలోని ప్రజలు వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని బంటుమిల్లి ఫైర్ ఆఫీసర్ గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. అగ్నిప్రమాదల పై ప్రజలకు అవగహన కల్పిస్తు ప్రభుత్వం నిర్వహి స్తున్న అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం స్థానిక ఫైర్ స్టేషన్ నందు ఫైర్ ఆఫీసర్ గుమ్మడి వెంకటేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు.

పంచాయతీ కార్యాలయాలలో గ్రామసభలు

విశాలాంధ్ర-కూచిపూడి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం 21గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఆయా పంచాయతీలలోని వాలంటీర్లకే పరిమితమైన ఈ గ్రామ సభలలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల గ్రేడ్ 5 కార్యదర్శి సమావేశాల నిర్వహణపై సభలకు విన్నవించి వివరించారు. ఏటా జనవరి 2, ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి జయంతి), జూలై 1, అక్టోబర్ 2 (మహాత్మా గాంధీ జయంతి) తారీకులలో తప్పనిసరిగానిర్వహించే గ్రామ సభలో భాగంగానే కార్యక్రమాన్ని నిర్వహించారు.

గద్దె కుటుంబసభ్యులకు మండలి పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : గద్దె కుటుంబసభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించి సానుభూతి తెలిపారు. 2వ వార్డుకు చెందిన గద్దె వెంకటేశ్వరావు(చిట్టియ్య) ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మండలి శుక్రవారం వారి గృహానికి వెళ్ళి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం మాజీ యంపిపి బివిఎస్ కనకదుర్గ, బిసి నాయకులు మాజీ వార్డు సభ్యులు మెగావత్ గోపి, బండె రాఘవాలతో పాటు పలువురు పాల్గొన్నారు.

'ప్రచార భేరి'ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బీజేపీని సాగనంపి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక డిపో సెంటర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో కార్మిక సంఘాల నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏఐటీయూసీ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. మోడీ విధానాలతో దేశంలోని అన్ని రంగాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ వ్యక్తులకు అప్ప జెప్తూ లక్షల కోట్ల రూపాయలను మెక్కు తున్నారని దుయ్య బట్టారు. మోడీ విధానాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ప్రచార భేరి కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జగ్గయ్య పేట నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆంబోజి శివాజి, పట్టణ కార్యదర్శి జూనేబోయిన శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్ బాబు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం శివ ప్రసాద్, వివిధ యూనియన్‌ల నాయకులు మస్తాన్, సత్యనారాయణ, యాదగిరి, వాసు, కొండా,నాగులు, లంకా గోవిందరాజులు, భాను తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 132వ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా విజయవాడ గవర్నర్‌పేటోలని అప్కాబ్ కేంద్ర కార్యాయలంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏదైనా ఒక వెనుకబడిన గ్రామంలో అభివృద్ధి పనులు చేయాలని ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ సీజీఎం రాజయ్య, జీఎంలు కృష్ణారావు, రామచంద్రయ్య, రాంప్రసాద్, డీజీఎంలు షఫీ, ప్రశాంతి, ఝాన్సీ, యూనియన్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కి సీపీఐ శ్రేణుల నివాళులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి సీపీఐ జగ్గయ్యపేట పట్టణ సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అణగారిని ప్రజలకు సమ సమానతలు కల్పించిన రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి అంబోజి శివాజీ, పట్టణ సహాయ కార్యదర్శి షేక్ అసదుల్లా, సీనియర్ పార్టీ నాయకులు దంతాల బాలరాజు, బోగ్యం నాగులు, పట్టణ నాయకులు మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలులో...

మార్పు వెలుగుల్లో అంబేద్కర్ భావాజాలాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా అభివృద్ధి పథంలో సాగాల్సిన అవసరం ఉందని సీపీఐ సీనియర్ నేత వల్లంకొండ బ్రాహ్మం పేర్కొన్నారు. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం పెనుగంచిప్రోలులో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ బోళ్ల రవికుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా వల్లం కొండ బ్రాహ్మం, మాజీ ఎంపిపి పొన్నం నరసింహరావు, చూండూరి సుబ్బారావు, చాగంటి రామకృష్ణ, సీపీఎం నాయకులు దార నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగినేటి. గోపాల కృష్ణ మూర్తి, మాజీ జడ్ పి టీ సి. గజ్జి. కృష్ణ మూర్తి. మాజీ సర్పంచ్ జిల్లే పల్లి. సుదీర్ బాబు. కె. సతీష్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ.54 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో శాశ్వత అన్నదాన పథకానికి గుంటూరు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ గోరంట్ల వాస్తవ్యులు రెడ్డి బత్తిన ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని రూ.54 వేలు ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావుకు విరాళంగా అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కోలా రామారావు ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్ జేఎస్వి ప్రసాద్ లు పాల్గొన్నారు.

రూ.10,116 విరాళం

తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో నిత్య అన్న ప్రసాదానికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ గాజుల రామారావు వాస్తవ్యులు మండవ చంద్రకాంత్ లక్ష్మీ తిరుపతమ్మ దంపతులు వారి కుమారులు దేవాన్ష్ అద్విక్ పేర్లపై రూ.10,116 విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ధర్మకర్త కోలా రామారావు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లి అభివృద్ధికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధన కోసం అభివృద్ధి, సుందరీ కరణ పనులు చేపడుతున్న మన కోసం మనం ట్రస్టు విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి రామ్మోహనరావు రూ. లక్ష విరాళం అందజేశారు. భార్య దాసరి స్వర్ణలత వర్ధంతి సందర్భంగా రామ్మోహనరావు ఈ విరాళాన్ని ట్రస్ట్ ప్రతినిధులు డాక్టర్ డీఆర్కే ప్రసాద్, డాక్టర్ పద్మావతి, నల్లూరి రామారావులకు అందచేశారు. విరాళం, స్వచ్ఛ చల్లపల్లి ఆధ్వర్యంలో గస్తీగది వద్ద సుమారు 1500 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రంలో పాదచారులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ప్రాతూరి శాస్త్రి పర్యవేక్షించారు.

నూతన సొభగులతో కృష్ణవేణి మాత విగ్రహం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రాష్ట్రానికి జీవనాడి అయిన కృష్ణానది తీరాన ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణవేణి మాత విగ్రహానికి మానాశికం పట్టీలు కలశంలను ప్రజలను ఆకట్టుకునే విధంగా నూతన సొభగులతో తీర్చిదిద్దినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద మరమత్తుల అనంతరం నూతన కృష్ణవేణి మాత విగ్రహాన్ని శుక్రవారం కలెక్టర్‌ఎస్, విజయవాడ మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. అనతరం ఆయన మాట్లాడుతూ దేశానికి జీవనాడులు నదులేనని, మన రాష్ట్రంలో కృష్ణానదికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. 1980 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చన్నరెడ్డి కృష్ణావేణి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి జాతికి అకింతం చేశారని గుర్తు చేశారు. అనంతరం 1990 సంవత్సరంలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కృష్ణా పుష్కరాల సందర్భంగా కృష్ణావేణి మాత విగ్రహానికి మరమత్తులు నిర్వహించి కలశం, పట్టీలు, ఎగ్జిబిషన్ హాల్‌ను నిర్మించి విగ్రహ ప్రాంగణానికి వైభవం తీసుకొచ్చారన్నారు. ఇటీవల కృష్ణావేణి మత విగ్రహం, ప్రాంగణం కళాహీనంగా ఉండడాన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమైన మరమత్తులు నిర్వహించి నూతన సొభగులతో పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆదేశించారన్నారు. దీంతో కనకదుర్గ దేవస్థానం నిధులు రూ.3.10 కోట్లుతో కృష్ణావేణి విగ్రహానికి పట్టీలు, కలశం, హంసలకు మరమత్తులు నిర్వహించి రంగులతో తీర్చిదిద్ది సందర్శకులను ఆకట్టుకునేలా పూర్వ వైభవాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సంక్షేమం, అభివృద్ధి రెండింటికి సమ ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. కృష్ణావేణి విగ్రహంతో పాటు చూట్టు ఉన్న ప్రాంగణాకి కూడా పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సహకారించిన కనక దుర్గ దేవస్థానం అధికారులను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవస్థానం చైర్మన్ రాంబాబు, ఏవో డీ.భ్రమరాంబ, ఇఇ ఎల్.రమ, జలవనరుల శాఖ ఇఇ కృష్ణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకొండూరులో అంబేద్కర్‌కు నివాళులు

విశాలాంధ్ర-ఎ కొండూరు : చీమలపాడు గ్రామ కొత్తూరు సెంటర్‌లో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగం మనకు స్వతంత్రంగా జీవించే హక్కు కల్పించిందని ఆ హక్కును నేడు దేశాన్ని పాలిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ముసుగులో ఉన్న బీజేపీ మతోన్మాద శక్తులు హరించి మనం ఏమి తినాలి, ఏమి తాగాలి అని వారే నిర్ణయించి కులాలుగా మతాలుగా విభజించి పాలిస్తున్నారని ప్రజలందరూ గమనించి ఈ మతోన్మాదులునుండి మనల్ని మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎ కొండూరు జెడ్పీటీసీ భూక్యా గనియా మాట్లాడుతూ దేశంలో ఎక్కువ మంది అంబేద్కర్ నిమ్నకులాలు దళితులకు సంభందించి వ్యక్తిగా చూస్తున్నారని అది తప్పని ఆ మహోన్నత వ్యక్తి అందరి వాడని అంటరానితనాన్ని రూపుమాపడం కోసం రాజ్యాంగంలో అనేక రకమైన హక్కులు కల్పించిన గొప్ప దార్శనికుడని కొనియాడారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి రిటైర్డ్ టీచర్ కోచ్చర్ల నాగభూషణం పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె రాజారావు. ఎస్ కె. కరీముల్లా ఎస్. సోములు. కొనకళ్ళ బుజ్జి. చీపు సత్యనారాయణ. పి. వడ్డీకాసులు పాఠాన్ రహంతుల్లా ఖాన్. పూర్ణాచారి సోమా చైతన్య. తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ చలివేంద్రాన్ని సందర్శించిన సీపీఐ అగ్రనేతలు బినయ్ విశ్వం, కె.రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశ్యంతో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చల్లపల్లి బంగ్లా వద్ద భగత్‌సింగ్ పేరుతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి, ఎంపీ బినయ్ విశ్వం, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా లస్సీ, మజ్జిగ పంపిణీ చేశారు. యువకులు ఉత్సాహంగా సామాజిక సేవలో పాల్గొటాన్ని బినయ్ విశ్వం అభినందించారు. ప్రజలతో మరింత మమేకం కావాలని సూచించారు. యువ నాయకత్వం బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శివారెడ్డి, నగర కార్యదర్శి ఎం.సాయికుమార్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.

నేటి ప్రచార భేరి కార్యక్రమం

విశాలాంధ్ర-విజయవాడ : దేశ్‌కి బచావ్! మోదీ హఠావో!! బేజేపీ నరేంద్రమోదీ ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు పాతబస్తీ, ట్రైలర్‌పేట, జోడు బొమ్మల సెంటర్ 49, 50, 54, 55 డివిజన్ల ఆధ్వర్యంలో జరుగుతుందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు ఊర్వశీ సెంటర్ వద్ద 36, 27, 28, 33 డివిజన్ల ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

వాడవాడలా అంబేద్కర్ జయంతి

సీపీఐ, డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో..

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : భారత కమ్యూనిస్టు పార్టీ 17, 18 డివిజన్‌లు, దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కృష్ణలంక చలసానినగర్‌లోని సిద్ధేం కృష్ణారెడ్డిభవన్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సీపీఐ 18వ డివిజన్ సహాయ కార్యదర్శి కూరాకుల స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) జండాను సీపీఐ 18వ డివిజన్ కార్యదర్శి అంబడిపూడి మోహన్‌కుమార్ ఎగురవేయగా, అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. దళిత హక్కుల పోరాట సమితి నగర అధ్యక్షులు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య, సీపీఐ 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ, పార్టీ స్థానిక సీనియర్ నాయకులు గుంజా గోపాలం, షేక్ బాబూలాల్, చలసాని ఆటోరిక్షా డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ కోశాధికారి చింతల శ్రీనివాసులు తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సీపీఐ 17 డివిజన్ సహాయ కార్యదర్శి గంగవరపు వెంకట కొండారెడ్డి, సీపీఐ 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, పార్టీ స్థానిక సీనియర్ నాయకులు జల్ది చిన్నారావు, సీపీఐ 18వ డివిజన్ మహిళా సమాఖ్య నాయకులు సంగుల విజయకుమారి, నాయకులు షేక్ నజీర్, మేడెబోయిన విజయరావు, మహంకాళి, జగన్నాథం, దారా మల్లేశ్వరరావు, ఉస్తేల రాహేల్‌బాబు, పొట్నూరి సూరిబాబు, కూరాకుల రవి, తోట ప్రవీణ్, కూరాకుల ముఖేష్, జల్ది వెంకటేష్, మహిళా కార్యకర్తలు గద్దల సుజాత, ప్రభ, ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, దళిత సామాజిక వర్గ సానుభూతి పరులు, కుల, మత బేధాల్లేని అన్ని సామాజిక వర్గాలు పాల్గొని మాట్లాడారు. సీపీఐ 17, 18 డివిజన్ శాఖలు, డీహెచ్‌పీఎస్ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

49వ డివిజన్‌లో..

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : సీపీఐ 49వ డివిజన్ ఆధ్వర్యంలో 132వ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, 49వ డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, 55వ డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రాము, ఏఐవైఎఫ్ నాయకులు లంకె సాయి, తిప్పా బత్తుల వెంకటేశ్వరరావు, చేపూరి నాగేశ్వరావు, వినుకొండ శాంసన్, జిర్రా పెద్దలాజర్, కోరంకి చిన్నారావు, ఇప్పిలి రంగారావు, గువ్వలగట్టు రాంబాబు, నడకుదుటి సూర్యనారాయణ, మోకా దుర్గారావు, సయ్యద్ అకిం తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ 49వ డివిజన్ అధ్వర్యంలో ఫ్రైజర్‌పేటలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిర్వహించారు. మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వి వినోద్, వి రాజు, వి చిన్నా, కె సల్మాన్ ఎం నందన్, పి నిఖిల్, వి నవీన్, కె సిద్దు, పి ధనుష్, ఎం అఖిల్, కె ఆనంద్, అర్ చిన్ను తదితరులు పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో..

అంబేద్కర్ జయంతిని 47వ డివిజన్ ఐజాక్ వీధి వద్ద నిర్వహించారు. నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ స్వాతంత్ర్యానికి ముందు వున్న అస్పృశ్యత అంటరానితనంకు వ్యతిరేకంగా ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు డివి రమణబాబు, సీనియర్ నాయకులు అర్ యాకోబు, డివిజన్ కార్యదర్శి మైఖేల్, ఎండీ యక్బాల్, అర్ ప్రభుదాస్, టి యలమంద, బోట్ల శ్రీను, పి సోమేశ్వరరావు, కరోతి వెంకటేశ్వరావు, శిరం నాగేశ్వరావు, ఎన్ సూరిబాబు, వి రామారావు, పి వెంకటేశ్వరావు , జి భాస్కర్, ఏ వెంకటేశ్వరావు, పి మల్లేశ్వరరావు, ఉప్పరి జక్రయ్యా, స్థానిక నాయకులు, గండికోట రాజా, కంభాల పిచ్చయ్య, టిడిపి ఎస్ సి సెల్ నాయకులు యర్రా రామారావు, పదాల అప్పారావు, ఏఐవైఎఫ్ నాయకులు సాయి కుమార్ తదితులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలి : పంచదార్ల దుర్గాంబ

45వ డివిజన్, జోజినగర్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ మాట్లడుతూ అంబేద్కర్ ఆశించిన ఆశ యాలు సమ సమాజం నిర్మాణం సాధ్యమైన రోజే పరిపూర్ణమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాద్ రాజు, డివిజన్ సహాయ కార్యదర్శి జోసఫ్, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి సాయి కుమార్, సహాయ కార్యదర్శి చందు, అయ్యప్ప, సన్నీ, చుంటు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ దార్శనికుడు అంబేద్కర్: బుట్టి రాయప్ప

విశాలాంధ్ర-విజయవాడ : ఆర్థిక, సామాజిక వివక్షతకు గురవుతున్న ప్రజలకు దశ, దిశా నిర్దేశం చేసి నవసమాజ నిర్మాతగా, చిరస్మరణీయునిగా కోట్లాది మంది హృదయాల్లో చెరగని స్థానాన్ని పొందిన నవ భారత నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుట్టి రాయప్ప నివాళులర్పించారు. బి,ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 34వ డివిజన్‌లోని కేదారేశ్వరపేటలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ సమగ్ర అభివృద్ధికై రాజకీయ, ఆర్థిక, సామాజిక వివక్షతల నిర్మూలన కోరకు అంబేద్కర్ అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. అత్యంత పవిత్రమూ శిరోధార్యమూ అయిన రాజ్యాంగాన్ని ప్రజలందరూ ఐక్యంగా అమలు కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ కార్యదర్శి కాళ్ల చిన్నప్ప, సహాయ కార్యదర్శులు దొడ్డా కుమార్, కాళ్ల విజయ్, కాళ్ల ప్రకాశరావు, సిహెచ్. మారయ్య, సీమెచ్ వెలంగణమ్మ, గోసు దానమ్మ బెత్తె అమ్ములు, యు.నారాయణ, కాళ్ల థామస్, కాళ్ల రాజు, బి.రమేష్, వరకాల విజయ్, బండి యోహాను, బుట్టి లత, కాళ్ల కోమల్, సీహెచ్.సైదులు, ప్రత్తిపాటి రాజు, సీహెచ్.ప్రణయ్, కాళ్ల చైతన్య, దుబ్బల విజయ్, కాళ్ల మీన తదితరులు పాల్గొన్నారు.

7వ డివిజన్‌లో..

విశాలాంధ్ర-విజయవాడ : 7వ డివిజన్ బోయపాటి మాధవరావు స్మారక గ్రంథాలయం వద్ద అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణరావు అధ్యక్షతన జరిగాయి. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు సీహెచ్ బాబురావు, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు అపురుబోతు రాము, సహాయ కార్యదర్శి పందిరి నూకరాజు, సీపీఎం డివిజన్ కార్యదర్శి పి .మురహరిరావు, బి. సత్యవతి, డి. శాంత, పి. శ్రీనివాసరావు, కాళ్ళ శ్రీనివాసరావు, జి. కుమార్దాస్, కొల్లి రమణ, చుక్కల నానాజీ, బి. రాజు, వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణ నిధి అన్నారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సుంకర వీరభద్రరావు భవనంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, జిల్లా కార్యవర్గ సభ్యుడు తూము కృష్ణయ్య, నగర కార్యదర్శి కొత్తపల్లి సుందరరావులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఉదయ్, అయినాల ముత్తయ్య, బాణాల అశోకు, పల్లపు మురళి, తోట పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పద్మావతి మొక్కలు నాటారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామ వార్డు సచివాలయాల్లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. సీపీఎం, తేదేపా, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిపారు.

నేడు కె.రామకృష్ణ జగ్గయ్యపేట రాక

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేశ్‌కి బచావ్! మోదీ హఠావో!! ప్రచార భేరి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 15వ తేదీ సాయంత్రం 4:30 గంటలకు జగ్గయ్యపేట లో నిర్వహించనున్న ఈ ప్రచార భేరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-తిరువూరు: కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులు, కర్షకులు, పేద మధ్య తరగతి వర్గాల ప్రజల పొట్టగొడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తూము కృష్ణయ్య పిలుపునిచ్చారు. బీజేపీని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం నినాదంతో సీపీఐ, సీపీఎం పార్టీలు ఉమ్మడి కార్యాచరణతో చేపట్టిన కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం కృష్ణయ్య ప్రారంభించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో కరపత్రాలు పంచి, ప్రజా మద్దతు అభ్యర్థించారు. బీజేపీ పాలనలో రోజురోజుకీ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరలు, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రజాజీవనం అస్తవ్యస్తంగా మారడానికి ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని కృష్ణయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కృష్ణయ్య, నాగుల్ మీరా, సుందరరావు, ఉదయ్, అశోక్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

ప్రచార భేరి జయప్రదం చేయండి : బుడ్డి రమేష్

విశాలాంధ్ర-మైలవరం: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మా ర్గమును నిలదీయాల్సిన సమయం ఇదే అని లేకపోతే మనందరి జీవితంలో రాబోయే రోజుల్లో చీకటిమయం అని మోడీ, అమిత్‌షాల నాయకత్వంలో ఆర్ఎస్ఎస్‌లు అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉండవలసిన మత విద్వేషం ను రేపుతున్నారని శుక్రవారం అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే సీపీఐ ప్రచార భేరి వాలు పోస్టర్‌ను, కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో సీపీఐ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రచారసభలో, పాదయాత్రలో పాల్గొనాలని, అంబేద్కర్ చిత్రపటానికి నివాళు ర్పించారు. సీపీఐ జికొండూరు మండల కార్యదర్శి జి శ్రీనివాసరెడ్డి ప్రసంగిస్తూ ప్రచార భేరి కార్యక్రమంలో ప్రతి కార్యకర్త తప్పక పాల్గొనాలని సూచించారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఆయన కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చెవుటూరు గ్రామ మహిళాకార్యకర్తలు ఎస్‌కే బాజీబీ, సైదాభి, మహాభా, అస్మా ఫాతిమా, మరాభి, భాగ్యమ్మ, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/ చిట్‌ఫండ్/ క్లెయిమ్ పిటీషన్ నెం.12/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నర్‌పేట బ్రాంచి రిప్రజెంటెడ్ బై /డివిజనల్/సీనియర్ మేనేజర్/ జి.పి.ఎ హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
M.Jyothi & అదర్స్ - అపోనెంట్స్
Opp-2: P.Radha Krishna . S/o. Satyanarayana, Hindu aged 44 Years D.No: 9-13/1, Sivalayam Street, Enikepadu, Vijayawada, Krishna Dist.
మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.1,20,390/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది. 21-04-23వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందు మూలముగా తెలియజేయు నది ఏమనగా ది.21-04-23 తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది.21-04-23 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొనగలరు. లేనియెడల మీ పరోక్ష మందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 21-04-23, ఉదయం గం॥10.30ని॥లు
(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్
డివిజనల్/ సీనియర్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.151/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నరుపేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
M. Jyothi & అదర్స్ - అపోనెంట్స్
Opp-4: P. Radha Krishna, S/o. Satya Narayana, Hindu, Aged about 50 Years, Occupation : Postman, Ramavarapadu, Resident of D.No : 9-13/1, Enikepadu, Vijayawada, Krishna Dist.
మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.3,99,250/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది.21-04-2023వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది.21-04-2023తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది.21-04-2023 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం॥10.30ని॥లు
(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్
డివిజనల్/సీనియర్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.158/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నరుపేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
G. Santhi Santhoshini & అదర్స్ - అపోనెంట్స్
Opp-4: P. Pardha Saradhi, S/o. Satya Narayana, Hindu, Age 46 Years, R/o. H.No : 2-21, Nidamanuru, Vijayawada, Krishna Dist.
మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.2,57,900/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది.21-04-2023వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది.21-04-2023తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది.21-04-2023 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం॥10.30ని॥లు
(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్
డివిజనల్/సీనియర్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.159/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నరుపేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
S. Kanaka Durga Sailaja & అదర్స్ - అపోనెంట్స్
Opp-4: P. Radha Krishna, S/o. Satya Narayana, Hindu, Age 44 Years, R/o. H.No : 9-13/1, Sivalayam Street, Enikipadu, Vijayawada, Krishna Dist.
మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.1,16,000/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది.21-04-2023వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది.21-04-2023తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది.21-04-2023 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం॥10.30ని॥లు
(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్
డివిజనల్/సీనియర్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.152/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నరుపేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
R. Yuggandhar & అదర్స్ - అపోనెంట్స్
Opp-3: P. Radha Krishna, S/o. Satya Narayana, Hindu, Aged about 44 Years, D.No :9-13/1, Enikepadu, Vijayawada, Krishna Dist.
Opp-4: D. Gopinath, S/o. D. Jacob, Hindu, Aged about 60 Years, D.No : 28-70, ST Colony, Kondapalli, Vijayawada, Krishna Dist.
మీ పై పైన ఉదహరించిన క్లెయిమ్ పిటీషన్‌ను పైనుదహరించిన డిస్ప్యూటెంట్ చిట్ బాకీ వసూలు నిమిత్తము రూ.2,57,900/- దాఖలు చేసియున్నారు. శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ (ఆర్బిట్రేటర్) ఎదుట మీ వాదనలు తెలుపుకొనుటకుగాను ది.21-04-2023వ తేదీ హాజరు అవుట కొరకు నోటీసుకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయమని ఆదేశించియున్నారు. కావున ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది.21-04-2023తేదీన మీరు స్వయంగా గానీ, మీ తరుపున న్యాయవాది ద్వారాగానీ శ్రీయుత డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్, జిల్లా రిజిస్ట్రార్ వారి కార్యాలయము, డోర్ నెం.56-6-7ఎ, ప్రియా చిల్డ్రన్ హాస్పటల్ ఎదురుగా, పంట కాలువ రోడ్డు, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ నందు ది.21-04-2023 ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి తమ అక్షేపణలు తెలియ చేసుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు ఈ క్లెయిమ్‌ను విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది : 21-04-2023, ఉదయం గం॥10.30ని॥లు
(శ్రీయుత కోర్టువారి ఆదేశాల ప్రకారం)
యమ్/యస్.శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్
డివిజనల్/సీనియర్ మేనేజర్

ప్రకటన
మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్/ఆర్బిట్రేటర్ (డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్) కోర్టు విజయవాడ, కృష్ణాజిల్లా ఆర్బిట్రేషన్/చిట్‌ఫండ్/క్లెయిమ్ పిటీషన్ నెం.155/2022
బిట్వీన్ :
యమ్/యస్. శ్రీరామ్ చిట్స్ ప్రై లిమిటెడ్, గవర్నరుపేట, బ్రాంచి రిప్రజెంటెడ్ బై డివిజనల్ / సీనియర్ మేనేజర్/జి.పి.ఎ.హోల్డర్ - డిస్ప్యూటెంట్
మరియు
G. Santhi Santhoshini & అదర్స్ - అపోనెంట్స్
Opp-3: P. Radha Krishna, S/o. Satyanarayana, Hindu, Age 46 Years, R/o. H.No : 9-13/1, Enikipadu, Vijayawada, Krishna Dist.
Opp-5: T. Raja Sekhar, S/o. Papaih, Hindu, Age 34 years, H.No.1-78, Ramalayam Street, Ramavarapadu, Vijayawada.
